
ఆర్.కె.అసోసియేట్స్
అపూర్వ
సహోదరులు
దర్శకత్వం: కె.రాఘవేంద్రరావు బి.ఎ., నిర్మాత: కె.కృష్ణమోహన్‌రావు
LAKSHMI PUBS
Bhaskar

తన ప్రయోగాన్ని ఆచరణలో పెట్టక ముందే జర్మనీ ఓడిపోవడం, హిట్లర్ మరణించడం జరిగింది."

"ఆ శాస్త్రజ్ఞుడు తన పరిశోధన గురించి వివరణతో డైరీలో రాసి కొన్నాళ్ళకు చనిపోయాడు. ఆ తర్వాత దేశాన్ని ప్రగతి పథంలో నిర్మించుకుంటూ ఈ విషయం ఎవరూ పట్టించుకోలేదు."

"ఇప్పుడు మీరెందుకు దీన్ని గురించి కృషి చేస్తున్నారు?"

"ఒక మనిషిని చంపటం కోసం."

ప్రజ్ఞ ఉలికిపడింది.

"కాని...నాకు కావల్సిన లూథరిన్ సిస్టం **L U (ab)** రక్తం ఎక్కడా దొరకడం లేదు."

"పోనీ నా రక్తం తీసి పరీక్ష చేయండి" అంది ప్రజ్ఞ హఠాత్తుగా.

"లేదమ్మా. నా ఆశ నిరాశ చేసుకున్నాను. ఆ గ్రూప్ దొరకదు."

"ప్రయత్నించి చూడండి."

సర్వోత్తమ్ ఆమె మీడియల్ క్యూబిటల్ వెయిన్ నుంచి ఫైవ్ సి.సి. దాకా నెత్తురు తీసుకున్నాడు.

పది నిమిషాలు...ఏం జరుగుతున్నదో తెలీటంలేదు. ప్రజ్ఞ గుండె ఠక్ ఠక్‌మని కొట్టుకుంటున్నది.

ఉన్నట్లుండి సర్వోత్తమ్ పెద్ద కేక పెట్టాడు. "దిసీజ్ అన్ బిలీవబుల్. టెర్రిఫిక్."

ప్రజ్ఞకు ఏం జరిగిందో తెలుసుకుందామని చాలా ఆత్రుతగా వుంది.

"నా జీవితంలో యిది నేను సాధించగలనని అనుకోలేదు ప్రజ్ఞా! కొన్నివేల మందిలో నేను వెదికిన రక్తం నీలో దొరికింది. నీ ఒక్క నెత్తుటి బొట్టు...ఒక్క నికోటిన్ డ్రాప్‌తో కలిపి మానవ శరీరానికి తాకించగలిగితే... వాటీజ్ దిస్? మైగాడ్!"

బహుళద్వాదశి
మూగవోని ప్రగతి పాట
మ్రోగుతుంది జనత నోట
మనిషి రచన ముగుస్తుంది
మందిలోన నిలుస్తుంది

"అంకుల్! ఏం జరిగింది?" అడిగింది ప్రజ్ఞ ఆందోళనగా.

"చెస్ట్ పెయిన్!" చాలా సివియర్‌గా వస్తోంది."

ఎక్సయిట్‌మెంట్‌వల్ల అతనికి గుండెలో నొప్పి వచ్చిందని గ్రహించింది. "అంకుల్! వెంటనే డాక్టర్ని కన్‌సల్ట్ చెయ్యండి" అంది.

తర్వాత సర్వోత్తమ్ రెండు మూడు నెలల కంటే బ్రతకలేదు.

చివరి రోజుల్లో ఆమెతో అన్నాడు. "ప్రజ్ఞా! మాపు లేదని నువ్వు బాధ పడకు. నీకెలాంటి యిబ్బందీ, అపకారం జరక్కుండా నమ్మకమైన పనివాళ్ళను ఏర్పాటు చేస్తున్నాను. నీ వజ్రాలను క్యాష్ చేసుకోవటంలోగాని, నిన్ను డాక్టర్ భరద్వాజ దగ్గరకు తీసుకెళ్ళటంలోగాని వాళ్ళు నీకు సాయం చెయ్యగలరు. డాక్టర్ భరద్వాజవల్ల నీకు తప్పకుండా మాపు వస్తుందని నమ్మకముంది. ప్రజ్ఞా! నీ మనసులో రగుల్తోన్న అగ్ని పర్వతాలు నాకు తెలుసు. నీ భర్తని క్రూరాతి క్రూరంగా తుదముట్టించిన దుండగుల్ని ఈ నెత్తుటి బొట్టు సాయంతో తుదముట్టించెయ్. నాకు...నాకు మాత్రం ఒక్క సాయం చెయ్. నేను జీవితంలో చేద్దామనుకున్న పని. ఒకానొక వ్యక్తిని నా ప్రాణ స్నేహితుడని నమ్మాను.

అతన్ని గుడ్డిగా నమ్మి మా యింట్లోని మనిషిగా మసలనిచ్చాను. ఆ చనువును దుర్వినియోగం చేసి అతను నా భార్య మనసునూ, శరీరాన్నీ దోచుకున్నాడు. ఒకసారి వేళకానివేళ యింటికి వచ్చేసరికి అతన్లో కరిగిపోతూన్న నా భార్య... కళ్ళారా ఆ దృశ్యం చూశాను. అటు అతను, యిటు నేను...ఈ సంఘటనను భరించలేక నా భార్య ఆత్మహత్య చేసుకుంది. అప్పట్నుంచీ అతన్ని చంపుదామని ఎంత ప్రయత్నించినా సంఘంలో అతనికున్న హోదా, అంతస్తూ...నన్ను నిస్సహాయుడ్ని చేసేవి. అందుకని యిన్‌డైరెక్ట్‌గా చంపటానికి ఈ మార్గాన్ని అన్వేషించాను. కాని...ప్రస్తుతం... మృత్యువుకు దగ్గర్లో వున్నాను. ప్రజ్ఞా! అతని పేరు, వివరాలు అన్నీ ఓ కవరులో రాసి నా షెల్ఫ్‌లో వుంచాను. నీ పనులన్నీ పూర్తయేదాకా ఆ కవరు చించవద్దు. తర్వాత తీసి చూడు. అతన్ని చంపెయ్యి. ఇది నా కోరిక.

** ** **

భరత్ డ్రైవ్ చేస్తున్న ఫియట్ కారు వేగంగా దూసుకు పోతోంది.

ప్రక్కన కూర్చున్న ఉపజ్ఞ "నాకింత వేగంగా డ్రైవ్ చెయ్యటమంటే చాలా యిష్టం" అంది.

భరత్ ఏమీ మాట్లాడలేదు.

"ఇందాకట్నుంచీ చూస్తున్నాను. మీరొక్క మాట కూడా మాట్లాడలేదు?"

"నా కాడపిల్లలతో మాట్లాడటమంటే పెద్ద యిష్టం వుండదు" అన్నాడు భరత్.




